

బండమైసమ్మనగర్‌లో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు ధన్‌రాజ్, సన్ని లవకుమార్ శ్రీశైలం, బాలకృష్ణ తదితరులు



దోమలగూడ గగన్‌మహల్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఓబీసీ మోర్చానగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, కేఆర్‌కే ప్రసాద్ తదితరులు



కవాడిగూడ మసీదు గల్లీలో గణనాథుడికి పూజలు చేస్తున్న నగర కాంగ్రెస్ నాయకులు కిట్టు, అసోసియేషన్ సభ్యులు



భజరంగ్ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయకుడికి పూజలు చేస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి, గాంధీనగర్ ఏసీపీ యాదగిరి తదితరులు



భోలక్‌పూర్ హెచ్‌బిఐ కాలనీలో విగ్నేశ్వరుడికి పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ దంపతులు, డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్



శక్తియూత్ అసోసియేషన్ ముషీరాబాద్‌లోని గణనాథునికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, నాయకులు



హుస్సేన్‌సాగర్‌లో గణపతిని నిమజ్జనం చేస్తున్న ముషీరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బిజ్జి శత్రు, యువకులు



అందరినీ ఆకట్టుకుంటున్న భరత్‌నగర్‌లో ఏర్పాటుచేసిన సత్యనారాయణస్వామి రూపంలో ఉన్న గణనాథుడు



గణనాథుడికి పూజలు చేస్తున్న రత్నానగర్ బస్తీ కమిటీ ప్రతినిధులు ఎంబీ.కిషోర్‌కుమార్, నర్సింగ్‌రావు, రాము యాదవ్, వీరయ్యగౌడ్, వెంకటేష్, సతీష్, మహేందర్



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలోని వినాయకుడికి పూజలు చేస్తున్న సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి తదితరులు

విఘ్నాలు తొలగించు విఘ్నేశా!



శక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్, జెనిగె శ్రీనివాస్ యాదవ్ తదితరులు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువైన వివిధ రూపాల్లోని గణనాథులకు పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొని, లంబోదరుడికి అంబర్‌పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్ ప్రత్యేక పూజలు చేశారు. కవాడిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, రాంనగర్, నల్లకుంట, అంబర్‌పేట ప్రాంతాల్లో వినాయక విగ్రహాలకు భక్తులు, మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి, తమతమ విఘ్నాలను తొలగించాలని వేడుకున్నారు.


- ముషీరాబాద్/అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి)



బర్కత్‌పురలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఈస్ట్ జన్ పీస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌శ్యామ్, రిటైర్డ్ ఏసీపీ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రసాద్ తదితరులు



గోల్నాక డివిజన్ గోవింద్‌నగర్‌లోని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులను సత్కరిస్తున్న నాయకులు



రాంనగర్‌లో త్రిశూల్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవతార్ వినాయకుడు



ఖైరతాబాద్‌లో జరిగిన సామూహిక గణపతి హోమంలో పాల్గొన్న ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పట్నం నాగభూషణం గౌడ్ దంపతులు



బాగ్‌లింగంపల్లి జై గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేషుడి పూజలో పాల్గొన్న సెంట్రల్ జోన్ ఎస్బీ ఏసీపీ కేవీఎం రాజు, నిర్వాహకులు తదితరులు



బాపూజీనగర్‌లో గణపతికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ ముషీరాబాద్ ప్రచార కార్యదర్శి వీరేష్



టీఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయకుడి వద్ద అమర్‌నాథ్ మంచులింగం వద్ద నిర్వాహకులు చిన్నా, ఆకాష్ తదితరులు



టీఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద కాశీ విశ్వనాథుడి జ్యోతిర్లింగం

ప్రత్యేక ఆకర్షణగా అమర్‌నాథ్ జ్యోతిర్లింగం సెట్టింగ్


తరలివస్తున్న భక్తులు

రాంనగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రాంనగర్ టీఆర్‌టీకాలనీలో టీఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర్‌నాథ్ మంచులింగం సెట్టింగ్, 12 జ్యోతిర్లింగాలతో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. మంచులింగం, జ్యోతిర్లింగాలను తిలకించేందుకు నగరం నుంచి నిత్యం నాలుగు నుంచి అయిదు వేలమంది వరకు భక్తులు రావడంతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది.

- టీఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ 63 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తుంది. కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆకాష్, చిన్నా వారి బృందం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం భారీ ఎత్తున ఆగమన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేస్థాయిలో అంతకన్నా రెట్టింపుగా ఏర్పాట్లు చేసి మండపాన్ని తీర్చిదిద్దారు. ఈ మండపానికి కుడివైపున కాశీవిశ్వనాథుడు, భీమశంకర, మల్లికార్జునస్వామి, సోమనాథుడి, కేదార్‌నాథ్, అమర్‌నాథ్, ఘృష్టేశ్వర, త్రయంబకేశ్వర్, నాగేశ్వర్, రామేశ్వరం, వైద్యనాథ్, ఓంకారేశ్వర్, మహాకాళేశ్వర్ వంటి 12 జ్యోతిర్లింగాలను, త్రిమూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎడమవైపు అమర్‌నాథ్ సెట్టింగ్ ఏర్పాటుచేసి అందులో మంచులింగం జ్యోతిర్లింగాలను నిర్మించారు. మొత్తం 20 లక్షల వ్యయంతో ఈ ఉత్సవాలను నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. టీఆర్‌టీ టీమ్ సభ్యులు అధిక శాతం తాము సంపాదించిన డబ్బును ఈ ఉత్సవాలకు కేటాయించడం విశేషం. జ్యోతిర్లింగాలను టీఆర్‌టీ కాలనీకి చెందిన మౌనిక ట్రావెల్స్ యజమాని 12 జ్యోతిర్లింగాలను అందుకు కావాల్సిన సెట్టింగ్‌కు స్వచ్ఛందంగా ఏర్పాటు చేయించారు. మండపానికి వచ్చే భక్తులకు ప్రత్యేకంగా బొట్టు, తీర్థప్రసాద వితరణ చేస్తున్నారు.



టీఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మహారాష్ట్ర కు చెందిన భీమశంకర జ్యోతిర్లింగం



టీఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయకుడి వద్ద శ్రీశైలం మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగం



గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణపతి వద్ద పూజా కార్యక్రమంలో నిర్వాహకుల తోపాటు సిద్దిఖి అహ్మద్



జ్యోతిర్లింగాలు, మంచు లింగంను చూసేందుకు బారులు తీరిన ప్రజలు

లక్ష్మీగణపతికి అన్నపూజ, పాలవెల్లిపందరి

చిక్కడపల్లి: ఆర్టీసీక్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి దేవాలయంలో వినాయకచవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి అన్న పూజ, పాలవెల్లిపందిరి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పాలవెల్లిపందిరిలో అన్నంతో అభిషేకించారు. పెద్దఎత్తున భక్తులు తరలొచ్చారు. ఆలయ చైర్మన్ మారిశెట్టి నర్సింగ్‌రావు, ఈవో లక్ష్మారెడ్డి పర్యవేక్షించారు.

గణేశుడిని కీర్తిస్తూ.. గానం

చిక్కడపల్లి: శిఖర ట్రాంక్విల్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. న్యాయవాది టీవీ శిరీష, టీవీ నివేదితలు గణనాథుడిని కీర్తిస్తూ స్వరపల్లవులతో గానం చేశారు. కమ్యూనిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి బాలగణేశ్ ప్రతిమలను అందజేశారు. నవ్య, గోపినాథ్, శ్రావణి ఆదోని తదితరులు పాటలతో భక్తులను అలరించారు.



టీవీ శిరీషను సన్మానిస్తున్న నిర్వాహకులు

మహిళా బిల్లులో సబ్ కోటా కోసం పోరాడాలి



ఎంపీ ఆర్.కృష్ణయ్యను సత్కరిస్తున్న సుగుణ

రాంనగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఇచ్చేందుకు పార్లమెంట్‌లో ఆర్.కృష్ణయ్య పోరాడాలని జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చెరకుల సుగుణ కోరారు. శుక్రవారం బీసీ భవన్‌లో ఆర్.కృష్ణయ్యను ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సుగుణ సూచించిన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

కార్మికులు, ఉద్యోగులను పట్టించుకోని బీఆర్‌టీయూ



మొగుళ్ల రాజిరెడ్డిని సత్కరిస్తున్న యూనియన్ నేతలు

బర్కత్‌పుర, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): 10 ఏళ్ల కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జలమండలిలోని కార్మికులు, ఉద్యోగుల సమస్యలను అధికార యూనియన్‌ను బీఆర్‌టీయూ పట్టించుకోలేదని జలమండలి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ చైర్మన్ మొగుళ్ల రాజిరెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బీఆర్‌టీయూ పూర్తిగా విస్మరించిందని, ఓటీ చేసిన వారికి బకాయిలను కూడా ఇప్పించలేకపోయిందని ఆయన విమర్శించారు. బర్కత్‌పురలోని యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైనందుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ స్టీరింగ్ కమిటీసభ్యులు రాఘవేంద్రరాజు, శ్రావణ్ కుమార్, ఎండీ జహంగీర్, బి.దేవేందర్, అక్తర్ అలీ, బి.నర్సింగ్‌రావు, బి.జయరాజ్, బి.మహేష్, బి.సాయిచరణ్, రాంచందర్, శంకర్‌ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.210 కోట్ల పెండింగ్ నిధులను చెల్లించాలి

కవాడిగూడ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): 25వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.210 కోట్ల నిధులను వెంటనే విడుదలచేయాలని షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ షెడ్యూల్డుకులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా చేపట్టారు.

బీసీలకు 50 శాతం నామినేటెడ్ పదవులివ్వాలి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం నియమించబోయే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం పదవులివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని బీసీ ఐక్యవేదిక కోరింది. శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లిలో జరిగిన ఐక్యవేదిక సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, దశరథం మాట్లాడుతూ తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బీసీ వర్గానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్ ఈ విషయంలో తగువిధంగా శ్రద్ధతీసుకోవాలని కోరారు.

అసెంబ్లీలో నిరుద్యోగుల సమస్యలు ప్రస్తావించండి

చిక్కడపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యలు ప్రస్తావించాలని పలువురు నిరుద్యోగ విద్యార్థులు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయాలని, జాబ్‌క్యాలెండర్ రిలీజ్ చేయాలని, ఉద్యోగాలు రాక నిరుద్యోగవిద్యార్థులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని ఎమ్మెల్యేను కోరారు.

పత్తి దిగుమతిపై సుంకం మినహాయింపు తగదు

కవాడిగూడ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పత్తి దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం సుంకం మినహాయింపు ఇవ్వడం తగదని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. పత్తి రైతులకు ఈ నిర్ణయం తీరని నష్టం కలిగిస్తుందన్నారు. శుక్రవారం లిబర్టీలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేజ్రీవాల్ నేతృత్వంలో 7న గుజరాత్‌లో జరిగే పత్తి రైతుసభకు తెలంగాణ రైతులు తరలిరావాలని కోరారు.

రెండో అంతస్తు నుంచి పడి బాలుడి మృతి!

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రెండంతస్తుల భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. అంబర్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేట పటేల్‌నగర్‌లోని శివాలయం వెనుక వైపు బొల్లి రాజు అనే వ్యక్తి భార్య, ఇద్దరు పిల్లలతో అద్దెకుంటున్నాడు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం ఆయన కుమారుడు శ్రేయాన్స్(18నెలలు) ఇంటిముందు ఆడుకుంటూ రెండోఅంతస్తు నుంచి కిందపడ్డాడు. దీంతో బాలుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. దీంతో స్థానికంగా విషాదఛాయలు నెలకొన్నాయి. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


చదువుపై కూడా ఆసక్తి ఉండాలి



కళాకారులతో సందీప్‌కుమార్, పీఎస్.మూర్తి, డాక్టర్ అనూహ్యారెడ్డి తదితరులు

రాంనగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కళారంగాలతోపాటు చదువుపై విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయం విజిటర్స్ ఫెలిసిటేషన్ సెంటర్ ఇన్‌చార్జి సందీప్‌కుమార్ సూచించారు. నగరంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం కోవిద ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ, కళాబంధు డాక్టర్ పి.అనూహ్యారెడ్డి ఆధ్వర్యంలో చినజీయర్‌స్వామి ఆస్థాన నాట్యవిద్వాంసులు ఘంటసాల పవన్‌కుమార్, కొరియోగ్రాఫర్‌తో అష్టలక్ష్మి నృత్యరూపకం, శ్రీలక్ష్మి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ గురువు అనుదీప్తి శిష్యబృందంచే నవదుర్గా నృత్యరూపకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చినుకు అకాడమీ చీఫ్ అడ్వయిజర్ పీ.ఎస్.మూర్తి, నాట్యగురువులు అనుదీప్తి, నిహారిక తదితరులు పాల్గొని కళాకారులను సత్కరించారు.

చంద్రకళశంకర్ సేవలు అభినందనీయం



చంద్రకళశంకర్ దంపతులను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

చిక్కడపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ మహిళాకాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు గుర్రం చంద్రకళశంకర్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని జవహర్‌నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ పేర్కొన్నారు. కొవిడ్ సమయంతోపాటు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న చంద్రకళ దంపతులను సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అశోక్‌నగర్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రమేష్, పాపన్న, మిర్చి రాజు, కాంగ్రెస్ నాయకులు సోలేటి భానుమతి, ఎల్లూరి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ సేవా పురస్కారాల ప్రదానం



అభివాదం చేస్తున్న మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నేతలు వీరస్వామిగౌడ్, సుమనగౌడ్ తదితరులు

రాంనగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సర్దార్ సర్వాయి పాపన్న మోపుదెబ్బ గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. సంఘం అధ్యక్షుడు జక్కి వీరస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సుమనగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఏడెల్లి అజయ్‌కుమార్‌కు సత్కారం



బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమితులైన ఏడెల్లి అజయ్‌కుమార్‌కు ఆ పార్టీ కార్యాలయంలో నల్లకుంట డివిజన్‌కు చెందిన బీజేపీ నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కుమార్, బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కేజే.బాబు, సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఎం.బి.కిషోర్‌కుమార్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు కె.సుమన్, నాయకుడు నరేష్‌కుమార్ పాల్గొన్నారు. - నల్లకుంట

బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యదర్శిగా రవీందర్‌గౌడ్



గోల్నాక, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సీనియర్ నాయకుడు, పార్టీ గోల్నాక డివిజన్ మాజీ అధ్యక్షుడు మూల రవీందర్ గౌడ్ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా నియమితులయ్యారు. రవీందర్‌గౌడ్ క్రమశిక్షణ, అంకితభావంతోనే పార్టీ నాయకత్వం ఆయనకు ఈ పదవి ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు.